ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కడప
జిల్లా వార్తలు
5
మంగళవారం 25 జూన్ 2024





ఎంత సంపాదించినా చచ్చాక మనిషికి ఆరడుగుల జాగానే మిగిలేది. కానీ అధికారం మాటున కొందరు నేతలు తరతరాలు తిన్నా తరగని ఆస్తులను అడ్డమార్గాల్లో కూడబెడుతున్నారు. కడపకు చెందిన నలుగురు వైసీపీ నేతలు భూకబ్జాలు, సెటిల్మెంట్లలో సిద్ధహస్తులంటారు. వీరి కోసం ప్రాణాలకు తెగించి మరీ సెటిల్‌మెంట్లు చేసిన శ్రీనివాసరెడ్డి.. గత ఏడాది జూన్ 23న పట్టపగలు.. నట్టనడిరోడ్డులో హత్యకు గురయ్యారు. దుండగులు బురఖాలు ధరించి దారికాచి మరీ హత్య చేయడం అప్పట్లో సంచలనం రేపింది. భూదందాలు సెటిల్‌మెంట్లలో వచ్చిన సొమ్ముల పంపిణీలో విభేదాలే హత్యకు కారణమని ఓ వైపు.. సెటిల్‌మెంట్లతో వచ్చిన సంపాదనతో తమను మించిపోతున్నాడని పెద్దలే ఆయన పనిపట్టారని మరోవైపు.. అప్పట్లో పుకార్లు షికారు చేశాయి. హత్యకు గురైంది వైసీసీ నేత.. అధికారంలో ఉన్నది వైసీపీ.. కానీ ఈ హత్యలో అసలు దోషులు మాత్రం తప్పించుకున్నారు. పెద్ద తలకాయలను తప్పించి పోలీసులు చోటామోటా వాళ్లను ఇందులో ఇరికించారనే ప్రచారం సాగింది. బాధితుడి భార్య ఫిర్యాదు చేసినా అనుమానితులను విచారించలేదు. టీడీపీ ప్రభుత్వం కొలువుదీరడంతో ఈ హత్య కేసును తిరగతోడారు. విచారణను సీఐడీకి అప్పగించారు. తిరుపతికి చెందిన సీఐడీ అధికారులు రహస్యంగా విచారణ చేపట్టడంతో.. శ్రీనివాసరెడ్డి హత్యకేసులో ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రమేయం ఉన్నవారందరిలో ఇప్పుడు వణుకు పుడుతోందని ప్రచారం జరుగుతోంది.



శ్రీనివాసరెడ్డి హత్య కేసు
సీఐడీకి

- ఆర్థిక లావాదేవీలతో సరిగ్గా ఏడాది క్రితం హత్య
- ఆ 'నలుగురికి' సెటిల్‌మెంటులో ఇతను కీలకం
- సెటిల్‌మెంట్లలో సంపాదించుకున్న సొమ్ములో వాటాల్లో తేడా
- పట్టపగలే నడిరోడ్డులో దారుణంగా హత్య
- జగన్ జమానాలో కీలక నిందితులను తప్పించిన వైనం
- న్యాయం జరగలేదంటూ అప్పట్లో శ్రీనివాసరెడ్డి సతీమణి గగ్గోలు
- ఇప్పుడు సీఐడీ విచారణతో కదులుతున్న డొంక
- బయటపడనున్న ఆర్థిక లావాదేవీలు, సెటిల్‌మెంట్లు



శ్రీనివాసరెడ్డి మృతదేహం (ఫైల్).. హత్యకు ఉపయోగించిన ఆయుధం

(కడప-ఆంధ్రజ్యోతి): సరిగ్గా ఏడాది క్రితం.. అంటే 2023 జూన్ 23న పొద్దున్నే 9గంటల్లోపే సంధ్య సర్కిల్‌లోని రాబిట్ ఫిట్‌నెస్ సెంటరులో వర్కవుట్ చేసుకుని ఇంటికి వెళుతున్న వైసీపీకి చెందిన శ్రీనివాసరెడ్డిని అత్యంత దారుణంగా సొంత మనుషులే కత్తులతో పొడిచి హతమార్చారు. అప్పట్లో ఈ హత్య జిల్లాలోనే కలకలం రేపడంతో పాటు వైసీపీలో హాట్‌టాపిక్‌గా మారింది. ఎందుకంటే అప్పటికే శ్రీనివాసరెడ్డి గ్యాంగ్‌స్టర్‌గా అంటే సెటిల్‌మెంట్లు చేయడంలో దిట్టగా ముద్రపడ్డాడు. అప్పుడు పవర్‌లో వైసీపీ ఉంది. అలాంటి వ్యక్తిని అత్యంత దారుణంగా నడిరోడ్డులో హత్యచేశారు. తీరా చూస్తే సొంత పార్టీ బ్యాచే హత్య చేసినట్లు అర్థమైంది. భూకబ్జాలు, సెటిల్‌మెంట్లతో దండుకున్న సొమ్ములో పంపకాల్లో తేడా రావడంతో శ్రీనివాసరెడ్డిని సన్నిహితులు అంతమొందించారనే చర్చ సాగింది. అప్పట్లో ఈ హత్య తరువాత రకరకాల అభియోగాలు, చర్చలు రేగాయి. హత్య కేసులో కీలకపాత్రధారుల పేర్లను తప్పించి కొందరి పేర్లను చేర్చి మమ అనిపించి జైలుకు పంపించారు. అయితే.. శ్రీనివాసరెడ్డి హత్య జరిగిన సరిగ్గా ఏడాదికి ఆ కేసు తెరపైకి వచ్చింది.

అప్పటి వైసీపీ పొలిటికల్ ప్రెజర్‌తో తూతూ మంత్రంగా విచారణ చేసి మమ అనిపించారు. అప్పట్లో శ్రీనివాసరెడ్డి సతీమణి కూడా విచారణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేయలేదు. తన భర్త హత్యలో పలువురిపై ఫిర్యాదు చేసినప్పటికీ అప్పుడు పోలీసు యంత్రాంగానికి వైసీపీ చెప్పిందే వేదం కావడంతో.. ఆమె కూడా ప్రశ్నించలేదని పరిస్థితి. ఏడాది తరువాత శ్రీనివాసరెడ్డి కేసులో నిజానిజాలు నిగ్గు తేల్చేందుకు సీఐడీ విచారణ మొదలు కావడం ఇప్పుడు వైసీపీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.

కడప నగరం సెటిల్‌మెంట్లు, కబ్జాలకు అడ్డాగా మారిందన్న విషయం శ్రీనివాసరెడ్డి హత్యతో బట్టబయలైంది. వైసీపీ హయాంలో కడపలో అప్పటి డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయరు సురేశ్‌బాబు, కమలాపురం మాజీ ఎమ్మెల్యే రవిరెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డిలకు ప్రాముఖ్యత ఉండేది. వీరి పేర్లు చెప్పుకుని కొందరు అప్పట్లో భారీ కబ్జాలకు, సెటిల్‌మెంట్లకు పాల్పడ్డారంటారు. ఎక్కడ భూకబ్జాలు జరిగినా ఆ బ్యాచ్‌నే కనిపించడంతో జనం కూడా అప్పట్లో భయపడుతూ వదిలేస్తూ వచ్చేవారు. కడప చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా జగన్ పాలనలో భూకబ్జాలు, సెటిల్‌మెంట్లు, దాడులు జరిగాయి. వందల కోట్ల విలువ చేసే స్థలాలను కబ్జా చేశారంటారు. ఇలాంటి లావాదేవీల మధ్య తలెత్తిన వివాదాలతోనే శ్రీనివాసరెడ్డి హత్య జరిగిందనే ప్రచారం ఉంది. సెటిల్‌మెంటు ద్వారా సంపాదించుకున్న ఆస్తుల్లో వాటాల కోసం, ఆధిపత్యం కోసం జరిగిన పోరులో శ్రీనివాసరెడ్డిని సొంత మనుషులే అత్యంత దారుణంగా చంపారంటారు.





మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా తమ్ముడు అహ్మద్‌తో మృతుడు శ్రీనివాసరెడ్డి (ఫైల్‌ఫొటో)



ఆర్టీసీ మాజీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డితో మృతుడు శ్రీనివాసరెడ్డి (ఫైల్ ఫొటో)



డిప్యూటీ మేయరు నిత్యానందరెడ్డితో శ్రీనివాసరెడ్డి.. (ఫైల్ ఫొటో)

పెద్దలను వదిలేశారు

శ్రీనివాసరెడ్డి కడపలో 'ఆ నలుగురికి' సంబంధించి భారీ ఎత్తున భూముల లావాదేవీలు సెటిల్ చేసినట్లు చెబుతారు. ఆ నలుగురికి సెటిల్‌మెంట్లు చేయడంలో శ్రీనివాసరెడ్డి కీరోల్ అంటారు. ఈ నేపథ్యంలో ఆయనకు కూడా భారీ స్థాయిలో ఆస్తులు వచ్చాయనే ప్రచారం ఉంది. వాటాలో తేడా వల్లనే హత్య జరిగిందంటారు. హత్య కేసులో పలువురి ప్రమేయంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు వచ్చాయి. అవన్నీ అప్పటి వైసీపీ నేతలు మేనేజ్ చేసి కేసును మమ అనిపించారు.

సీఐడీ చేతిలో

శ్రీనివాసరెడ్డి హత్య కేసులో అప్పట్లో పోలీసులు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాసులు, సురేశ్‌కుమార్, హరిబాబు, వెంకటసుబ్బయ్య, రాణి, సుబ్బారెడ్డిలను అరెస్టు చేశారు. అయితే గుంటినాగేంద్ర, విశ్వనాథరెడ్డి, జమీల్, పెట్రోలుబంకు రామ్మోహన్‌రెడ్డిలపై అనుమానం ఉందంటూ శ్రీనివాసులు సతీమణి మౌనిక ఫిర్యాదు చేశారు. వీరితో పాటు పలు పెద్ద తలకాయల హస్తం ఉందంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పట్లో వైసీపీ గవర్నమెంటులో ప్రజలు కట్టే సొమ్ముతో జీతాలు తీసుకుంటున్నామనే విషయం మరిచి ఉద్యోగులంతా టాప్ టు బాటమ్ వైసీపీకే జీ హుజూర్ అనేవారు. శ్రీనివాసరెడ్డి 'ఆ నలుగురి' కోసం పెద్దఎత్తున సెటిల్‌మెంట్లు చేశారంటారు. రాజంపేట బైపాస్, బిల్టప్ సర్కిల్, సాయిపేట, చిన్నచౌకు, వైజంక్షన్, చెర్లోపల్లె, పబ్బాపురం ఇలా.. పలుచోట్ల భారీ ఎత్తున సెటిల్‌మెంట్లు చేశారనే ప్రచారం ఉంది. ఇవన్నీ చేసింది ఆ ముఖ్యనేతల కోసమే అంటారు. అయితే హత్య తరువాత శ్రీనివారెడ్డి కుటుంబాన్ని ఆ నేతలు పూర్తిగా వదిలేశారంటారు. నిందితులను పట్టుకోవడంలో కూడా ఉదాశీనత చూపారని ప్రచారం ఉంది.

న్యాయం కోసం

శ్రీనివాసరెడ్డి ఎవరికోసం సెటిల్‌మెంట్లు చేశారో కడప గడపలో ప్రతి ఒక్కరికీ తెలుసంటారు. అయితే అతని ఎదుగుదలను సొంత బ్యాచే కాదు ఆ కీలక వ్యక్తులు కూడా సహించలేదని సమాచారం. ఆర్థిక లావాదేవీల కారణంగానే శ్రీనివాసరెడ్డిని దారుణంగా అంతమొందించారని ప్రచారం ఉన్నప్పటికీ ఈ హత్య వెనుక అప్పటి బడా బ్యాచ్ ముఖ్యనేతల పేర్లు బయటికి రాకుండా ఈ కేసును క్లోజ్ చేయడం విమర్శలకు తావిచ్చింది. ఇప్పుడు సీఐడీ ఈ కేసుపై ఆరా తీస్తుండడం వైసీపీలో వణుకు పుట్టిస్తోంది.

పులివెందుల మెడికల్ కళాశాలను పరిశీలించిన ఎన్ఎంసీ బృందం

పులివెందుల, జూన్ 24: పులివెందుల మెడికల్ కళాశాలను ఎన్ఎంసీ బృందం సోమవారం పరిశీలించింది. ఉదయం 9గంటల ప్రాంతంలో మెడికల్ కళాశాలకు వీరు వచ్చారు. ఓపీ, ఐపీ, అత్యవసర విభాగం భవనాలను, యంత్రాలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, డాక్టర్ విఘ్నేశ్వర్‌రావు, ఇతర డాక్టర్లతో చర్చించారు. అలాగే వైద్యం కోసం వచ్చిన రోగులతో మాట్లాడారు. అక్కడ వైద్యసేవలు ఎలా అందుతున్నాయని ఆరాతీశారు. ల్యాబ్‌లను పరిశీలించారు. అనంతరం పాత ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని అక్కడున్న వసతులు, వార్డులు, ఆపరేషన్ థియేటర్ గది, రక్తనిధి కేంద్రాన్ని పరిశీలించారు. వైద్యులతో మాట్లాడారు. అయితే ఆసుపత్రి పరిశీలనకు సంబంధించిన వివరాలేవీ వారు మీడియాకు వెల్లడించలేదు.

రూ.18 కోట్ల పనులపై విజిలెన్స్ అధికారుల తనిఖీ

మైదుకూరు, జూన్ 24: మైదుకూరు నియోజకవర్గంలో రూ.18 కోట్లతో చేపట్టిన రోడ్లు, కాలువల ఆధునికీకరణ పనులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. మండల కేంద్రమైన దువ్వూరు కేసీ కెనాల్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారుల బృందం రికార్డులను పరిశీలించింది. పనులు జరిగి మంజూరు చేసిన బిల్లులు, పెండింగ్‌లో ఉన్న బిల్లులకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు అనుమానాస్పదంగా ఉన్నవాటి రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. కేసీ కెనాల్ పరిధిలో 2023లో రూ.4 కోట్లతో 43 పనులు చేపట్టారు. వాటిలో దాదాపు రూ.3 కోట్ల మేరకు పనులు జరిగాయి. అదేవిధంగా స్పెషల్ గ్రాంట్ కింద ఆయకట్టు, రోడ్ల అభివృద్ధి కోసం మరో రూ.14 కోట్ల విలువైన పనులు మంజూరయ్యాయి. అందులో రూ.7 కోట్ల వరకు పనులు జరుగగా, వాటిలో నాణ్యత లేకుండా, పనులు చేయకుండా బిల్లులు తీసుకోవడం, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. వీటన్నింటిపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు సమాచారం.

గండి క్షేత్రంలో అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలి : ఎమ్మెల్సీ



ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల టౌన్, జూన్ 24: చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి విన్నవించారు. ఈ విషయమై ఆయన ఈనెల 22వ తేదీన దేవదాయశాఖ మంత్రికి లేఖ రాశారు. గత ఐదేళ్లుగా అనేక అవకతవకలు, అక్రమాలు జరిగాయన్నారు. అర్హత లేకున్నా ముకుందరెడ్డి అనే ఉద్యోగిని ఈఓగా నియమించి ఇష్టానుసారంగా అక్రమాలు చేశారన్నారు. ఉచిత అన్నదానం, భక్తులు ఇచ్చే విరాళాలు, దుకాణాల ద్వారా వచ్చే ఆదాయం, ప్రసాదాల విక్రయాలు, నిర్మాణాల విషయంలో అక్రమాలకు పాల్పడ్డారన్నారు. ఇష్టానుసారంగా వైసీపీ వారిని ఉద్యోగులుగా నియమించారన్నారు. నిధులు దేవస్థానం అకౌంట్‌లో జమచేయకుండా ఈఓ అకౌంట్‌లో జమచేసుకుని దుర్వినియోగం చేశారన్నారు. ఈ విషయాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ఎమ్మెల్సీ కోరారు.

యువకుని దారుణహత్య

- ముక్కలుగా నరికి సంచుల్లో వేసి.. ● వేరేచోట పడేసిన వైనం



మృతుడు మహేశ్వర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 24 : ప్రొద్దుటూరు పట్టణం వైఎంఆర్ కాలనీలో సోమవారం మహేశ్వరరెడ్డి అనే యువకుడు దారుణహత్యకు గురయ్యాడు. అతని శరీరాన్ని ముక్కలు చేసి సంచుల్లో పెట్టి వేరోచోట పడేశారు. పోలీసుల కథనం మేరకు..

వైఎంఆర్ కాలనీకి చెందిన నాగరత్నమ్మ భర్త చనిపోయాడు. ఆమెకు మహేశ్వరరెడ్డి (26) అనే కుమారుడు ఉన్నాడు. ఆమె దాదాపు 20 ఏళ్ల నుంచి మరిది భూమిరెడ్డి రామచంద్రారెడ్డితో సహజీవనం సాగిస్తున్నారు. అందరూ కలిసి ఒకే ఇంట్లోనే ఉండేవారు. మహేశ్వర్‌రెడ్డి భారతి సిమెంట్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తుండగా, రామచంద్రారెడ్డి(52) స్వీట్స్ తయారీ పనులు చేసేవాడు. ఇదిలా ఉండగా.. ఆదివారం రాత్రి డబ్బుల కోసం మహేశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తోంది. ఇంటిలో పడుకుని ఉన్న మహేశ్వర్‌రెడ్డిపై రామచంద్రారెడ్డి గొడ్డలితో దాడి చేసి చంపేశాడు. శరీర భాగాలను ముక్కలుగా చేశాడు. వాటిని రెండు సంచుల్లో మూట కట్టాడు. సోమవారం ఉదయం వాటిని ద్విచక్రవాహనంలో తీసుకెళ్లి ఊరవతల పడేశాడు. ఇంట్లో రక్తపు మరకలు ఉండటాన్ని గమనించన పొరుగింటి వారు పోలీసులకు తెలియజేశారు. ఈ క్రమంలో పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మధ్యాహ్నం డాగ్ స్క్వాడ్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. నాలుగు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టి సాయంత్రానికి చిన్నశెట్టిపల్లెరోడ్డు సమీపంలో గల మైలవరం ఉత్తర కాల్వవద్ద శరీర భాగాలు గుర్తించారు. అంబులెన్స్ ద్వారా వాటిని జిల్లాఆస్పత్రికి తరలించారు. కాగా హత్యకు గల పూర్తి కారణాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. నిందితుడు రామచంద్రారెడ్డి పరారీలో ఉండటంతో అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. నాగరత్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

హత్యకేసులో నిందితునికి యావజ్జీవ శిక్ష

- రూ.1.5లక్షలు జరిమానా

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 24: ఓ హత్యకేసులో నిందితుడికి యావజ్జీవంతో పాటు రూ.1.5లక్షలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు రెండో ఏడీజే కోర్టు న్యాయాధికారి రమేశ్‌కుమార్ తీర్పు ఇచ్చినట్లు టూ టౌన్ సీఐ అబ్దుల్ కలీం తెలిపారు. గోకుల్‌నగర్‌కు చెందిన హైందవి బీటెక్ పూర్తిచేసి స్థానికంగా బ్యాంక్ కోచింగ్ తీసుకునేవారు. రాజుపాలెంకు చెందిన చింతకుంట నవీన్‌కుమార్ హైందవి ఉన్న ఇంటి కింద పోర్షన్‌లో బాడుగకు ఉండేవాడు. 2017 జూలై 21న హైందవి ఒంటరిగా ఉన్న సమయములో అమెను బలవంతం చేశాడు. ఇందుకు అమె గట్టిగా కేకలు వేయగా కత్తి తీసుకుని గొంతులో పొడిచి చంపేశాడు. యువతి మెడలో ఉన్న బంగారు గొలుసు, కమ్మలు, సెల్‌ఫోన్ తీసుకుని పరారయ్యాడు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో నిందితునికి శిక్ష విధిస్తూ తీర్పు తెలిపారు. జరిమానా కట్టని పక్షంలో 6 సంవత్సరాల 9 నెలలపాటు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో వెళ్లడించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రాంప్రసాద్‌రెడ్డి వాదనలు వినిపించి నిందితుడికి శిక్ష పడేలా చేశారు.

ఎంపీగా పుట్టా మహేశ్ ప్రమాణం

మైదుకూరు, జూన్ 24: దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో సోమవారం ఏలూరు ఎంపీగా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఏలూరు ఎంపీగా ఆయన 1,78,326 ఓట్ల ఆధిక్యతతో గెలిపొందారు. ఈ క్రమంలో సోమవారం పార్లమెంట్‌లో సభ్యుల చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా తనయుడి ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌తో పాటు ఆయన రెండో కుమారుడు పీఆర్కే హాస్పటల్ అధినేత పుట్టా రవికుమార్‌యాదవ్ కూడా హాజరై అభినందనలు తెలిపారు.



పార్లమెంట్‌లో ఎంపీగా ప్రమాణం చేస్తున్న పుట్టా మహేశ్‌కుమార్ యాదవ్

సీఎం కుర్చీలో ఉన్నప్పుడు..
పులివెందుల ప్రజలు కనిపించలేదా?

- ఐదేళ్లలో పట్టుమని మూడు రోజులు కూడా గడపని జగన్ ● పదవి పోతూనే పులివెందుల గుర్తొచ్చిందా...
- లేదా అవినాశ్ చేతుల్లోకి పులివెందుల వెళ్లిందని తేరుకున్నారా ● మాజీ సీఎం జగన్ పర్యటనపై పులివెందుల ప్రజల మనోగతం

జగన్ ఐదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు పులివెందుల ప్రజలు గుర్తుకు రాలేదా.. వారి బాగోగులు చూడాలనే ధ్యాస లేదా.. పులివెందులలో ఏం జరుగుతోందని ఏనాడైనా పట్టించుకున్నారా.. అంతా అవినాశ్ చేతుల్లో పెట్టి నిమ్మకుండిపోతారా.. ఐదేళ్లలో కనిపించని పులివెందుల, అధికారం పోతూనే గుర్తుకు వచ్చిందా.. అని అక్కడి ప్రజలే చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రి సీటులో కూర్చున్న జగన్ ఏడాదికోసారి క్రిస్మస్ వేడుకలకు, వైఎస్సార్ జయంతి, వర్ధంతులకు రావడంతోనే సరి. ఇదంతా ప్రజలు గమనించరా. ఐదేళ్లలో వరుసగా మూడురోజులపాటు ఒక్కసారి కూడా పులివెందులలోని సొంత ఇంటిలో ఉండలేదు. అధికారం కోల్పోయిన వెంటనే సొంత ఇంటికి వచ్చారు. ఇక్కడ నిరసనలాంటి ఉక్కపోతకు గురయ్యారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకెళితే...



పులివెందులలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలతో మాట్లాడుతున్న జగన్

కడప, జూన్ 24 (ఆంధ్రజ్యోతి): జగన్ మాజీ సీఎం అయ్యాక పులివెందులలో మూడు రోజుల పర్యటనకు శనివారం వచ్చారు. అదికూడా పులివెందులలోని తన ఇంటి ముందు ఉన్న సొంత కార్యాలయంలో గడపడం అందరికీ ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. 2019లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి వరుసగా మూడురోజుల పాటు ఒక్కసారి కూడా పులివెందులలో గడపని జగన్.. అధికారం పోతూనే రావడంతో పులివెందుల ప్రజలే విస్మయానికి గురవుతున్నారు. ఘోర ఓటమి చవిచూసి దానిని జీర్ణించుకోలేక తాడేపల్లెలో ఉండలేక సొంత ఊరిలో మూడు రోజులు కార్యకర్తలు, నాయకులతో గడుపుదామని వచ్చినట్లు తెలిసింది. కాగా అప్పటికే పులివెందుల ప్రజల్లో జగన్ మీద కొంత అసహనం, వ్యతిరేకత చోటుచేసుకున్నాయి. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు పులివెందులలో ఏ నాయకుడూ ఆయనను స్వయంగా వెళ్లి కలిసేందుకు అవకాశమే ఇవ్వలేదు. కేవలం కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి ఆశీస్సులు ఉంటేనే జగన్ అపాయింట్‌మెంట్ దొరికేది. ఈ విషయాన్ని బహిరంగంగానే చెప్పుకొనేవారు.

పులివెందుల జగన్ చేయి దాటిపోయిందా..

పులివెందుల నియోజకవర్గం పూర్తిగా వైఎస్ కుటుంబం నుంచి అవినాశ్ కుటుంబం చేతిలోకి వెళ్లిందన్నది నగ్న సత్యం. వైఎస్ రాజశేఖరరెడ్డి, వివేకానందరెడ్డి, చివరకు జగన్‌కు సంబంధించిన వర్గం పులివెందులలో లేకపోవడం విశేషం. కాంట్రాక్టుల విషయానికి వచ్చినా, ఏదైన పదవి ఇవ్వాలన్నా అవినాశ్ ఆశీర్వాదం ఉంటేనే సాధ్యమయ్యేది. పులివెందులలో అవినాశ్ కుటుంబం చేరదీసిన నాయకుల విషయానికి వస్తే అటు ప్రజల్లో పలుకుబడి గాని, ఇటు రాజకీయ కుటుంబాలకు సంబంధించిన వారికి గానీ అక్కడ ప్రాధాన్యత ఉండదు. అంతా తనచుట్టూ తిరుగుతూ తన ఇంటి వద్ద రోజూ క్రమం తప్పకుండా హాజరు వేయించుకునే గల్లీ నాయకులకే పట్టం కట్టారు. దీంతో మొన్న పులివెందులలో మెజార్టీ తగ్గిందని అక్కడి ప్రజలు చెబుతున్నారు. జగన్ పులివెందులకు వచ్చి మూడు రోజులు గడపడం.. అవినాశ్ ముందే నాయకులు ఆక్రోశం వెళ్లగక్కడం తెలిసిందే. దీనితో పులివెందుల పరిస్థితి ఏమిటో జగన్‌కు అర్థమై ఉంటుందంటున్నారు. పూర్తిగా కడపను, పులివెందుల నియోజకవర్గాన్ని అవినాశ్ చేతుల్లో పెట్టడం సరైంది కాదేమోనని జగన్ ఆలోచనలో పడ్డట్లు తెలుస్తోంది.

ఓదార్పు కోసం వస్తే..

ఘోర ఓటమి చవిచూసిన జగన్.. తనకు పులివెందుల ప్రజల నుంచి ఓదార్పు లభిస్తుందనకుంటే నిరసనలు ఎదురవడం ఊహించని పరిణామం. ముందుగా ఐదు రోజుల పర్యటన అని.. అదో వస్తున్నారు, ఇదో వస్తున్నారని వైసీపీ నేతలు చెబుతూ వచ్చారు. చివరకు ఇక్కడి ప్రజల తీరుతో ఐదు రోజుల పర్యటన కాస్తా మూడు రోజులకే పరిమితమైంది. పాడా నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లులు చెల్లించకపోవడం, బిల్లులు రాకపోవడం, అవినాశ్ కుటుంబం వ్యవహరించిన తీరు అన్నీ కలిపి జగన్ ముందు బాధితులు ఏకరువు పెట్టారు. ఇదెక్కడి తలనొప్పిరా బాబూ అనుకుని జగన్ మూడు రోజులకే బయలుదేరి హెలికాప్టర్ ద్వారా కుటుంబ సమేతంగా బెంగళూరు వెళ్లిపోయారు. ఏది ఏమైనా పులివెందులలో ఇలాంటి పరిణామం ఎదురవుతుందని జగన్ కలలో కూడా ఊహించి ఉండరు.

ఆశల.. సాగులో..!

- వరుణుడు కరుణించేనా!
- ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న రైతులు
- దుక్కులు దున్నుతూ.. ఎరువులు చల్లుతూ

ముమ్మరంగా సేద్యపు పనుల్లో నిమగ్నం

పోరుమామిళ్ల/మైలవరం, జూన్ 24: మండలంలో గత ఖరీఫ్ సీజన్‌లో 4902 ఎకరాల్లో వరి, సజ్జ, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను సాగు చేశారు. ఈ సారి వర్షాలు సకాలంలో కురిస్తే ఈ విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంటున్నారు. కానీ ఇప్పటి వరకు సరైన వర్షాలు కురిసిన దాఖలాలు లేవు. గత ఏడాది ఈ సీజన్‌కు బ్రహ్మసాగర్ ప్రాజెక్టులో నీరు ఉండడంతో ఆ నీటిని చెరువులకు మళ్లించడంతో చెరువుకింద ఆయకట్టు ఆనుకుని ఉన్న పొలాలన్నీ పంటలు వేశారు. కానీ ఈ సారి ఆ పరిస్థితి లేకండా పోయింది. ఇప్పటి వరకు బ్రహ్మంసాగర్‌లో సరిపోయేంత నీరు లేకపోవడంతో పోరు మామిళ్ల చెరువుకు నీరు ప్రస్తుతానికి వచ్చే పరిస్థితి లేదు. ప్రస్తుతం చెరువుల్లో కూడా చుక్క నీరు లేకపోవడంతో రైతులంతా వరుణదేవుడు కోసం ఎదురు చూస్తున్నారు. పోరుమామిళ్ల చెరువుకు సంబం ధించి సాధారణ విస్తీర్ణం 4వేల ఎకరాలు ఉన్నా అనధికారికంగా పది వేల ఎకరాలు విస్తీర్ణం గల పొలాలున్నాయి. ప్రస్తుతం పోరుమామిళ్ల చెరువుకట్ట, మల్లకతవ కింద పొలాలన్నీ బీడు గానే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 2వేల వరకు వ్యవసాయ బోర్లు ఉన్నాయి. వీటినే ఆధారంగా చేసుకుని రైతులు తమ తమ ప్రాంతాల్లో పంటలు వేసేం దుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయ బోర్లు లేని రైతులు మాత్రం వరుణుడి కోసం ఎదురు చూస్తున్నారు.

మైలవరం మండలంలో 10వేల హెక్టార్లు సాధారణ విస్తీర్ణం కాగా ఈ ఖరీఫ్‌లో దాదాపు 2 వేల హెక్టరులలో సాగు చేయడానికి రైతులు సమాయత్తం అవుతున్నారు. గ్రామాల్లోని రైతులు రేగడి నేలల్లో సేద్యాలు చేయడం, ఎరువులను చల్లడం తదితర పనుల్లో నిమగ్నమయ్యారు. ఎక్కువగా తొర్రివేముల, కల్లుట్ల, తల మంచిపట్నం, వద్దిరాల, మైలవరం, చిన్నకొమెర్ల, పొన్నంపల్లి తదితర పంచాయతీ లలో 11 వందల హెక్టార్లలో మిరపసాగు, దాదాపు మూడు వందల హెక్టార్లలో పత్తి పంట సాగు చేసే అవకాశం ఉంది.

ఖరీఫ్‌లో అధి కంగా మండలంలో మిరప, పత్తి, జొన్న సాగు చేస్తారు. నార్జాంపల్లె, మైలవరం, తొర్రివేముల, చిన్నకొమెర్ల, దొమ్మర నంద్యాల, వేపరాల జలాశయం నుంచి కాలువ ద్వారా నీరు వచ్చే అవకాశం ఉండడంతో సాగుకు సమాయత్తం అవుతున్నారు. వారం పదిరోజుల్లో ఎప్పుడైనా వర్షం వస్తే విత్తనాలు నాటడం మొదలు పెట్టే అవకాశం ఉంది. లేదంటే బోరు బావుల ద్వారా వచ్చే నీటితో విత్తనాలు నాటేందుకు సిద్ధమవుతున్నారు.

ఎద్దుల బండితో పొలంలో ఎరువు తోలుతున్న రైతన్న



ట్రాక్టర్‌తో సేద్యపు పనులు చేస్తూ..





రైతన్నలు కోటి ఆశలతో ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సీజన్ ప్రారంభం కావడంతో ముమ్మరంగా సేద్యపు పనులు చేస్తు న్నారు. దుక్కులు దున్నడం, ఎరువుల చల్లడం తదితర పనుల్లో నిమ గ్నమయ్యారు. గత ఏడాది తీవ్ర వర్షాభావం నెలకొనడంతో చాలా వరకు భూములు బీడుగా మారాయి. అక్కడక్కడ అరకొర వర్షాలకు సాగు చేసిన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది అయినా వరుణదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండుతాయనే ఆశలతో అన్నదాతలు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతు న్నారు. అయితే సీజన్ ప్రారంభమై రోజులు గడుస్తున్నా సరైన వర్షం లేక వరుణుడి కరుణ కోసం ఎదురు చూపులు చూస్తు న్నారు. కాగా, వ్యవసాయ బోర్లు ఉన్న రైతులు మాత్రం బోర్ల కింద పంటలు సాగు చేసేందుకు సిద్ధమవుతున్నారు.



వ్యవసాయ బోర్ల కింద సాగుకు సిద్ధంగా...

వర్షం వస్తే.. వరి సాగు చేస్తాం

వ్యవసాయ బోర్ల కింద పంటలు సాగు చేశాం. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో బోర్లనే నమ్ముకుని మొక్కజొన్న పంట సాగు చేశాం. వర్షాలు సకాలంలో కురిసి చెరువుకు సమృద్ధిగా నీరు చేరితే వరి పైరు సాగు చేస్తాం.

- సుబ్బరాయుడు, సుంకేసులపల్లె



దుక్కి దున్ని సిద్ధం చేశాం..

పొలాలు దుక్కి దున్ని వరి నాట్లకు సిద్ధం చేసుకు న్నాం. సకాలంలో వర్షాలు కురిస్తే వరి పైరు వేసు కునేందుకు సిద్ధంగా ఉన్నాం. వరుణదేవుడు ఎప్పుడు కనికరిస్తాడో అని ఎదురు చూస్తున్నాం.

- యనమల సుబ్బరాయుడు, బలిజకోట

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి : ఎస్పీ



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ సిద్ధార్థ కౌశల్

కడప (క్రైం), జూన్ 24: జిల్లాలో బాధితులు పోలీసుశాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి న్యాయం చేయాలని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అధికారులను ఆదేంచారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలు లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా బాధితులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైం బారిన పడ్డ బాధితుల ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీసు అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు సైబర్ క్రైంకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్‌లైన్ వెబ్‌సైట్ డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.సైబర్‌క్రైం.గౌ.ఇన్ ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్(ఎన్‌సీఆర్‌పీ)లో మరియు టోల్‌ఫ్రీ నెం.1930కు ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు ఎస్పీ సూచించారు.

పీహెచ్‌డీ ప్రవేశాల ఇంటర్వ్యూలు ప్రారంభం

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 24 : ఏపీఆర్ సెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు పీహెచ్‌డీ ప్రవేశాల ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం ప్రారంభమైంది. అందులో బాగంగా కడప వైవీయూలో తొలిరోజు ఫైన్‌ఆర్ట్స్, మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ సబ్జెక్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్శిటీల నుంచి సబ్జెక్టు ఎక్స్‌పర్ట్‌ను ఆహ్వానించి ఇంటర్వ్యూలు సాగిస్తున్నారు. ఈ సందర్భంగా వైవీయూ ప్రవేశాల సంచాలకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు చింతా ప్రసాద్ మార్గదర్శకాల మేరకు ఇంటర్వ్యూలకు ఏర్పాట్లు పూర్తి చేసి నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 25న మేథమేటిక్స్, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు 26న మేథమేటిక్స్, 27న సైకాలజీ సబ్జెక్టులకు ఇంర్వ్యూలు జరగుతాయన్నారు. రీసెర్చ్ ప్రపోజల్‌తో పాటు అన్ని రకాల అర్హత పత్రాలతో ఆయా తేదీల్లో ఉదయం 10గంటలకు హాజరు కావాలని సూచించారు. సైకాలజీ, మేథమేటిక్స్ సబ్జెక్టుల వారు యూనివర్శిటీ ప్రాంగణంలోని డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్‌లో హాజరు కావాలని పొలిటికల్ సైన్స్ విద్యార్థులు ఆర్ట్సబ్లాకులో హాజరు కావాలన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను వినియోగించుకోవాలి

- జిల్లా ప్రధాన జడ్జి శ్రీదేవి

కడప(రూరల్) జూన్ 24: జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశాల మేరకు జూన్ 29న శనివారం ఉదయం నిర్వహిస్తున్న జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు, న్యాయవాదులు, సంబంధితశాఖల అధికారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన జడ్జి శ్రీదేవి పేర్కొన్నా రు. లోక్ అదాలత్‌లో ఒక సారి కేసు పరిష్కాం అయితే తిరిగి అపీల్ చేసుకోవడానికి వీలుపడదని సుప్రీంకోర్టు తీర్పుతో సమానంగా ఉంటుందన్నారు. ఇక్కడ కేసులు పరి ష్కారం చేయడం వలన డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. వ్యక్తిగత సంబంధాలు చెడవన్నారు. ఇలాంటి ప్రయోజనాలు ఉన్న లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో వినియోగించుకుని అధిక కేసుల పరిష్కారానికి తోడ్పడాలన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



గోపాల్‌రెడ్డి మృతదేహం

మైలవరం, జూన్ 24: మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామానికి చెందిన కర్నాటి అశ్వర్థరెడ్డి గారి గోపాల్‌రెడ్డి (60) అనే రైతు అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి మృతి చెందినట్లు తలమంచిపట్నం ఎస్‌ఐ హనుమంతు తెలిపారు. గోపాల్‌రెడ్డికి తనకున్న ఐదు ఎకరాల పొలంలో పంటలు సాగు చేశాడు. పంటల సాగు కోసం పలువురి వద్ద అప్పులు చేశాడు. పంటలు సక్రమంగా పండక నష్టాలు రావడం.. ఆరోగ్యం కూడా బాగా లేకపోవడంతో అప్పులు తీర్చలేమన్న మనస్థాపంతో సోమవారం ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. గోపాల్‌రెడ్డి కుమారుడు గురివిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

యువకుడిని కాపాడిన పోలీసులు



కడప (ఎన్టీఆర్ సర్కిల్), జూన్ 24: మండలంలోని ఆదినిమ్మాయపల్లె డ్యామ్ వద్ద సోమవారం నీటిలో కొట్టుకుపోతున్న యువకుడిని వల్లూరు పోలీసులు కాపాడారు. పోలీసుల వివరాల మేరకు.. పెండ్లిమర్రి మండలం మాచునూరుకు చెందిన చంద్ర అనే యువకుడు నదిలో కొట్టుకుపోవడాన్ని చూసి స్థానికులు కేకలు వేశారు. ఇంతలో అక్కడకు రౌండ్స్‌కు వచ్చిన ఎస్‌ఐ కత్తి వెంకటరమణ, సిబ్బంది గమనించి తాళ్ల సాయంతో యువకుడిని రక్షించి ఒడ్డుకు చేర్చారు. దీంతో స్థానికులు పోలీసుల సమయస్ఫూర్తిని కొనియాడారు.

అదుపు తప్పిన లారీ... తప్పిన ప్రమాదం



సికెదిన్నె, జూన్ 24: కడప-రాయచోటి జాతీయ రహదారిలోని గువ్వల చెరువు ఘాట్‌లో లారీ అదుపు తప్పిన ఘటనలో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. రాయచోటివైపు నుంచి కడపకు వస్తున్న లారీ గువ్వల చెరువు ఘాట్ మీదుగా వెళుతూ అదుపు తప్పింది. దీంతో డ్రైవర్ నెమ్మదిగా నడుపుతూ నాలుగవ మలుపు వద్ద మట్టికుప్ప ఎక్కించాడు. దీంతో లారీ ముందు టైర్లు మట్టికుప్పపైకి ఎక్కి ఆగిపోవంతో పెద్ద ప్రమాదం తప్పింది. లారీ వేగంగా వచ్చి ఉంటే దాదాపు వంద అడుగుల లోయలో పడి పెద్ద ప్రమాదం జరిగేది. డ్రైవర్ ఎంతో చాకచక్యంగా వాహనాన్ని అదుపుచేయడంతో ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదని తెలిసింది.

రైల్వే సామగ్రి చోరీ చేసిన వ్యక్తి అదుపులోకి..

కడప (ఎడ్యుకేషన్), జూన్ 24: రైల్వే సామగ్రి చోరీకి పాల్పడిన వ్యక్తిని కడప రైల్వేస్టేషన్‌లో సోమవారం ఆర్‌పీఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. కడప రైల్వేయార్డులో ఉన్న రైల్వే సామగ్రిని దేవునికడపకు చెందిన శివమణికంఠ చోరీ చేసి వెళుతుండగా ఆర్పీఎఫ్ పోలీసులు గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. రైల్వే సామగ్రిని చోరీ చేయడం పెద్ద నేరమని.. చోరీకి పాల్పడ్డ శివమణికంఠను గుంతకల్లు రైల్వేకోర్టులో మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచనున్నట్లు తెలిపారు. నిందితుడిని పట్టుకున్న వారిలో ఆర్పీఎఫ్‌సీఐతో పాటు హెడ్‌కానిస్టేబుళ్లు ప్రభాకర్‌రెడ్డి, రామచంద్ర, కానిస్టేబుల్ పోతు రాజు తదితరులు ఉన్నారు.

ఐదు ఎర్రచందనం దుంగలు స్వాధీనం



స్మగ్లర్లు, పట్టుబడ్డ దుంగలతో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

రాజంపేట, జూన్ 24: రాజంపేట అటవీ పరిధిలోని తుమ్మలబైలు అటవీ ప్రాంతంలో ఐదు ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని, ఇరువురు స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. ఆర్‌ఎస్ఐ టి.రాఘవేంద్ర ఆధ్వర్యంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుంటూ వెళుతూ కనిపించారన్నారు. వారిని చుట్టుముట్టగా ఇద్దరు స్మగ్లర్లు దొరికారన్నారు. తమిళనాడు రాష్ట్రం ఏలూరు జిల్లా అనైకట్టు గ్రామానికి చెందిన పొన్నుస్వామిరాజీ, ప్రభు వెల్లియన్‌లను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచామన్నారు.

దేవుడి ముసుగులో కబ్జాకు యత్నం

కబ్జాకు ప్రయత్నించిన చెరువు స్థలం ఇదే



బద్వేలు రూరల్, జూన్ 24: మండల పరిధిలోని బయనపల్లె గ్రామ సమీపంలో చెరువు స్థలాన్ని దేవుడి ముసుగులో కొందరు కబ్జా చేసేందుకు యత్నించగా.. మరో వర్గం వారు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివరాలిలా.. బయనపల్లె గ్రామ సమీపంలోని చెరువు ప్రాంతాన్ని గ్రామస్తులు శ్మశాన వాటికగా వాడుకుంటున్నారు. చెరువు నీటితో నిండిన సమయంలో రోడ్డుపైనే ప్రధాన రహదారిపైనే దహన సంస్కారాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయితే బయనపల్లె సత్రంకు సంబంధించిన ఓ వ్యక్తి చర్చి నిర్మాణం చేపడతామంటూ ఆ స్థలంలో ఓ శిలువ నాటి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా బయనపల్లె గ్రామస్తులు వెళ్లి అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తి గతంలో సంచలనం రేకెత్తించిన నకిలీ తయారీ పట్టా కేసుల్లో ప్రధాన నిందితుడు కావడం గమనార్హం. అయితే ఈ ఘటనకు టీడీపీ నాయకులతో సంబంధాలు ఉన్నాయంటూ ఓ వర్గం ప్రచారం చేయగా, వైసీపీ నాయకులు అండగా ఉన్నారంటూ మరో వర్గం ప్రచారానికి తెర లేపింది. అయితే స్థాని క రెవెన్యూ అధికారులు చెరువు స్థలాన్ని ఎవరు ఆక్రమించినా చర్యలు చేపడతామంటూ హెచ్చరిక బోర్డులు స్థలంలో పాతారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా కాపు కాస్తున్నారు.

స్నేహితుడి కుటుంబానికి అండగా...



ఎస్.కే.హుస్సేన్ కుమార్తె వివాహానికి హాజరైన అతని స్నేహితులు

పులివెందుల రూరల్, జూన్ 24: పులివెందులలో 1997-2000లో లయోలా డిగ్రీ కళాశాలలో బి.కామ్ బ్యాచ్ విద్యార్థులు వారంతా.. ఆ బ్యాచ్‌లో తొండూరు మండలం మల్లేలకు చెందిన ఎస్.కే.హుస్సేన్ అలాం ఒకరు. ఈయన 2007లో పనికి వెళ్లి విద్యుదాఘాతానికి గురై మరణించారు. హుస్సేన్ మరణవార్త విన్న సహచరులందరూ చలించిపోయారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు.

సోమవారం స్నేహితుడి మొదటి కుమార్తె వివాహానికి హాజరయ్యారు. వీరిని చూసిన హుస్సేన్ అలాం కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. కాగా, అలాం స్నేహితులం దరూ అప్పట్లో నిర్ణయించుకున్న మేరకు అతని కుటుంబానికి రూ.1,44,500 సాయం చేశారు. వీరు స్నేహబంధానికి ఇచ్చిన విలువలను చూసి వివాహానికి హాజరైన పలువురు అభినందించారు.

కారు ఢీ... వ్యక్తికి తీవ్రగాయాలు

రామాపురం, జూన్ 24: కర్నూలు- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని గువ్వలచెరువు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెడ్డినాయక్ అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... గువ్వలచెరువు గ్రామానికి చెందిన బుక్కే రెడ్డినాయక్ గ్రామ సచివాలయంలో పనిచేస్తున్నాడు. రోడ్డు దాటుతుండగా కడప వైపు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో రెడ్డినాయక్‌కు తలపై తీవ్ర రక్తగాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి రామాపురం పోలీసులు చేసుకొని గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వీఎల్ ప్రసాద్‌రెడ్డి తెలిపారు.

వ్యక్తి అదృశ్యం



కుంచెం అనంతరెడ్డి

కడప (క్రైం), జూన్ 24: మండలంలోని చెరువుకిందపల్లెకు చెందిన కుంచెం అనంతరెడ్డి (30) రెండు రోజుల నుంచి కనిపించడంలేదని, కడపకు వచ్చి ఆర్టీసీ బస్టాండు సమీపంలో ఓ హోటల్‌కు వచ్చి స్నేహితులతో కలిసి తిరిగి వైజంక్షన్‌లో కోచింగ్ సెంటరుకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ సంఘటనపై అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదివారం రాత్రి కేసు నమోదు చేసినట్లు చిన్నచౌకు ఎస్‌ఐ మహ్మద్ రఫి తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు చిన్నచౌకు సీఐ సెల్:9121100520, ఎస్‌ఐ 9121100521, 9121100522 లలో సంప్రదించాలని తెలిపారు.

జగన్ విలాస భవనాలపై విచారణ జరపాలి : డీఎల్



'ఆంధ్రజ్యోతి' పేపర్ చూపుతున్న డీఎల్

ఖాజీపేట, జూన్ 24: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జిల్లాకు ఒక విలాసవంతమైన భవనాన్ని, పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 'ఆంధ్రజ్యోతి' పేపర్ చూపించి రాష్ట్రంలో ఇన్ని విలాసవంతమైన భవనాలు జగన్ ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. ఈ విలాసవంతమైన భవనాలను ప్రభుత్వ భూముల్లో నిర్మించుకోవడం చూస్తే ఆయన అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. ఇలాంటి భవనాలపై ప్రస్తుత ప్రభుత్వం విచారణ చేపడితే మరిన్ని బయట పడే అవకాశం ఉందన్నారు. ఇలాంటి తప్పిదాలు మరొకరు చేయకుండా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

అధికారులు జగన్‌ను ఆదర్శంగా తీసుకున్నారు

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని అధికారులు పనిచేస్తున్నారని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. సోమవారం ఖాజీపేట పంచాయతీ ఆఫీసులో గత మూడేళ్లుగా జరిగిన పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎల్ మాట్లాడుతూ పంచాయతీలో అనేక అక్రమాలు జరిగాయని, మూడు సంవత్సరాలకు ముగ్గురు అధికారులను మార్చారన్నారు. వైసీపీ నాయకుల అవినీతికి అధికారులు కూడా సహకరిస్తూ బిల్లులు మంజూరు చేస్తున్నారన్నారు. సుంకేసుల రోడ్డుపై మట్టి చల్లి బిల్లులు చేసుకున్నారని, అలాగే చాలాచోట్ల అవినీతి జరిగిందని.. వీటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపితే నిజాలు బయటకు వస్తాయన్నారు.

చెస్‌లో సత్తా చాటిన కడప చిన్నారి



కడప (స్పోర్ట్స్) జూన్ 24: చెన్నై నగరంలోని రాయపేటలో ఈనెల 23న చెన్నై రోటరీ క్లబ్, వైఎంసీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఎఫ్ఐడీఈ ర్యాపిడ్ రేటింగ్ చెస్ టోర్నమెంట్‌లో కడప నగరానికి చెందిన చిన్నారి అమీనా సత్తా చాటింది. అండర్-8 బాలికల విభాగంలో తొమ్మిదవ స్థానం సాధించింది. సుమారు 650 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్న ఈ చెస్ టోర్నమెంట్‌లో అమీనా ప్రతిభ కనబరచడం పట్ల పలువురు జిల్లా చెస్ క్రీడాకారులు హర్షం వెలిబుచ్చారు.



జీవశాస్త్ర ఫోరంతో సృజనాత్మక ఆవిష్కరణలు

● ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 24 : జీవశాస్త్ర ఫోరంతో సృజనాత్మక నూతన ఆవిస్కరణలు రూపొందించవచ్చని వైవీయూ జంతు శాస్త్రం ప్రొఫెసరు ఎస్.వెంకట్రామిరెడ్డి తెలిపారు. కడప నగరం మున్సిపల్ కార్పొరేషన్ మెయిన్ స్కూలులో జిల్లా బయాలాజికల్ సైన్స్ ఫోరం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీయ వ్యక్తీకరణ, స్వాతంత్ర పరిశోధన నిర్మాణాత్మక కార్యకలాపాలు సైన్స్ ఫోరం అందించే కొన్ని అంశాల న్నారు. తరగతి గది, సైన్స్ ఫోరం మధ్య సమన్వయం విద్యార్థులకు వారి పాఠ్యాంశాలను పర్యావరణ సహా పాఠ్యాంశాలను సూక్ష్మంగా పూర్తి చేయడానికి వెన్నెముకగాను సృజనాత్మక నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడంలో ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు.

నూతన కార్యవర్గం

గౌరవ సలహాదారులుగా వెంకట్రామిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బాల అంకిరెడ్డి, రేణుకాదేవి, జిల్లా అధ్యక్షుడు విజయ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రామ్మోహన్, ఉపాధ్యక్షుడిగా సుజాతారాణి, ఆర్.శ్రీనివా సులరెడ్డి, మహిళా కార్యదర్శిగా ఎస్.విజయేశ్వరి, కోశాధికారిగా ఎస్. ఆయుబ్‌ఖాన్‌లను ఎంపిక చేశారు. అలాగే ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పులివెందుల టౌన్, జూన్ 24: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపు మేరకు అమ్మకోసం ఒక మొక్కను నాటండి అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటారు.









కౌలు రైతులను గుర్తించి కార్డులు ఇప్పించాలి

కమలాపురం రూరల్, జూన్ 24 : కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని మండలాల్లో కౌలుకు భూములు సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి వారికి కౌలుకార్డులు ఇప్పించే విధంగా చూడాలని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం సహాయ వ్యవసాయ సంచాలకులు కార్యాలయం కమలాపురం నందు కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని ఎర్రగుంట్ల, వల్లూరు, కమలాపురం, వీరపునాయునిపల్లె మండలాల గ్రామ వ్యవసాయ సహాయకులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల లాభాలు, మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలో ఆర్‌టీకే సిబ్బందికి తెలిపామన్నారు. సరస్వతి, సాయిజ్యోతి, శ్యాంబాబు, వ్యవసాయ విస్తరణాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న మాజీ సర్పంచు

వేముల, జూన్ 24: నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మొక్కుకున్న మాజీ సర్పంచు నాగేశ్వరమ్మ ఆ మొక్కు తీర్చుకున్నారు. సోమవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి ఆధ్వర్యంలో నాగేశ్వరమ్మ వేములలోని శివాలయంలో 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు.చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని నమ్మి న ప్రజలు టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s Shriram Finance Ltd Pulivendula** branch I issue the following notice. My client company intends to grant a loan facility to **Sri Bachu Venkata Subba Rao** S/o Ramaiah Setty, residing at D.No. 13/52, Opposite Police Station, Vempalli Village, Post & Mandal YSR Dt. under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions are any individual money lenders are hereby informed that if any objections regarding the said loan property, the public shall inform in writing within seven days from the date of this notice for the below mentioned property, otherwise it shall be deemed that there are no objections from anybody and any objections received after **five days** will not binding upon my client's company for the below mentioned schedule property. **SCHEDULE**: YSR Kadapa Dt, Proddatur Registration District, Vempalli Sub-Dt. Vempalli Mandal, Vempalli Grama Panchayat area, Vempalli Village Fields, S.No. 396, 9th Ward Kummari Street, an area measuring 45.33 sq. yards comprise open site within the following **BOUNDARIES:** East - Rastha, West - Vacant site of S. Chand Basha, North - Vacant site of S. Chand Basha, South - House belongs to S. Hussain. **In between measuring** : East-West: 34 feet or 10.31meters, North -South : 12 feet or 3.64 meters total measuring 45.33 Sq. yards or 38.07 Sq.meters comprise open site full.

A. Narasimha Reddy, M.A., B.Ed., B.L.
Advocate, Pulivendula

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s Shriram Finance Ltd Pulivendula** branch I issue the following notice. My client company intends to grant a loan facility to **Sri Nallagari Venkata Rami Reddy** S/o N. Rami Reddy, residing at D.No. 13/340A, Pulivendula Road, Vempalli Village, Post & Mandal YSR Dt. under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions are any individual money lenders are hereby informed that if any objections regarding the said loan property, the public shall inform in writing within seven days from the date of this notice for the below mentioned property, otherwise it shall be deemed that there are no objections from anybody and any objections received after **five days** will not binding upon my client's company for the below mentioned schedule property. **SCHEDULE**: YSR Kadapa Dt, Proddatur Registration District, Vempalli Sub-Dt. Vempalli Mandal, Vempalli Grama Panchayat area, Vempalli Village Fields, S.No. 360, 13th Ward beside New ITI, Plot No. E-3 an area measuring 408 Sq. yards out of it 238 Sq. yards comprise 28 cubits open site in this open site constructing semi finished house within the following **BOUNDARIES:** East - Vacant site of Namburi Anjaneyulu, West - 20 feet vacant site in plot no. E3 belongs to Kalamkuntla Ramamohan Reddy, North - Vacant site of Namburi Anjaneyulu, South - 15 feet rastha. **In between measuring** : East-West: 14 yards or 28 cubits or 12.74 meters, North -South : 17 yards or 34 cubits or 15.47 meters total 238 Sq. yards or 199.92 Sq.meters comprise open site.

A. Narasimha Reddy, M.A., B.Ed., B.L.
Advocate, Pulivendula

తాగునీటి సమస్యపై తక్షణం స్పందించండి

● మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే క్రిష్ణచైతన్యరెడ్డి


మాట్లాడుతున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి

కడప (ఎన్టీఆర్ సర్కిల్), జూన్ 24 : ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం వల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకాల అమలులో గతంలో అ న్యాయం జరిగినట్లు రైతులు చెబుతున్నారని, వారికి న్యాయం చేయాలని మండల వ్యవసాయాధికారిని ఆదేశించారు. నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నిధులకు ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో వల్లూరు తన సొంత మండలం అని వచ్చే విద్యాసంవత్సరంలో పదోత రగతి ఫలితాల్లో జిల్లాలో ఈ మండలం మొదటి స్థానంలో రావాలని ఆయన ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల కొరత ఉంటే తన దృష్టికి తీసు కురావాలన్నారు.

భూముల పంపిణీపై నివేదిక ఇవ్వండి

ఐదు సంవత్సరాలుగా వల్లూరు మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూ పంపిణీపై నివేదిక ఇవ్వాలని తహసీల్దారు అమర్‌నాథరెడ్డిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆన్‌లైన్‌లో జరిగిన అవకతవకలు ఇకపై పునరావృతం కాకూడదని, ధ్రువీకరణ పత్రాల జారీలో ఇబ్బంది పెట్టవద్దన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ప్రజల వినతి

తమ సమస్యలను పరిస్కరించాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. లేబాక గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి ట్యాంకును శుభ్రపరచలేదని, పైడికాల్వలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఫిర్యాదు చేశారు. ఇంటింటికీ ట్యాప్ కనెక్షన్ ఉన్నా తాగునీరు మాత్రం రావడంలేదని వెంకటేశాపురం వాసులు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే ఇది తనసొంత మండలమని, ప్రజలు తన దృష్టికి సమస్యలు తీసుకురాకూడదన్నారు. మండలంలో ఒక్క డయేరియా కేసు కూడా నమోదు కాకూడదన్నారు. అధికారుల్లో మార్పులు రావాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, అలాగే మీరు కూడా ఎవరితోనూ మాట పడొద్దు అన్నారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

మండల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డికి టీడీపీ మండల అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.

వైవీయూ వీసీ, రిజిస్ట్రార్‌ను వెంటనే తొలగించాలి

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 24: వైవీయూలో అక్రమాలు చేసిన ప్రస్తుత వీసీ, రిజిస్ట్రార్లను అలాగే గత వీసీ సూర్యకళావతి, రిజిస్ట్రార్ విజయరాఘవప్రసాద్‌లను వీరికి ముందుండి నడిపిస్తున్న ఆర్కిటెక్చర్ రిజిస్ట్రారు వీసీ సురేంద్రనాథ్‌రెడ్డిలను వెంటనే తొలగించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. సోమవారం కడప నగరం సీపీ బ్రౌన్ గ్రంథాలయం ఎదుట పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం జరిగిన బీఈడీ అడ్మిషన్లలో ఆయా కళాశాలలకు ఎలాంటి భవనాలు, అధ్యాపకులు, లైబ్రరీ లేకున్నా అడ్మిషన్లు జరుపుకునేందుకు ఒక్కో కళాశాల నుంచి లక్షల రూపాయలు ప్రస్తుత వీసీ, రిజిస్ట్రారు దోచుకున్నారని ఆరోపించారు. అదేవిధంగా ప్రస్తుత వీసీ, రిజిస్ట్రారు హయాంలో 150 మందిని అవుట్‌సోర్సింగ్ పోస్టులు ఎలాంటి రిజర్వేషన్లు పాటించకుండా చేర్చుకున్నారన్నారు. సంపత్‌కుమార్ అనే వ్యక్తిని ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా రూ.70వేల జీతంతో ఉద్యోగం ఇచ్చారన్నారు. వీరిపై విచారణ చేపట్టి తక్షణం చర్యలు తీసుకోవాలని, అలాగే స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి కూడా దృష్టిసారించాలని కోరారు. పీడీఎస్‌యూ నాయకులు గణేశ్, సీరజ్, సుచిత్, సాయి, గౌస్, వినయ్, సంపత్ , శ్రీనివాసులరెడ్డి, రమణ పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న పీడీఎస్‌యూ ప్రతినిధులు

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల అందజేత

పులివెందుల టౌన్, జూన్ 24: మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లె జడ్పీ హై స్కూల్లో ఈ యేడాది 10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. దివ్యాంగుల సంస్థ చైర్మన్ కె.జనార్దన్‌రెడ్డి ఆయన సేవా సంస్థ ద్వారా రూ.10వేలు అందించారు. మొదటి స్థానంలో నిలిచిన హైదవికి రూ.5000, రెండవస్థానంలో నిలిచిన మనోజ్ఞకి రూ.3000, మూడవస్థానంలో నిలిచిన చరితకు రూ.2000 ప్రోత్సాహంగా అందించారు.

మూగబోయిన జియో ఫోన్లు

వేంపల్లె, జూన్ 24: మండలంలోని మారుమూల గ్రామమైన గిడ్డంగివారిపల్లెలో వారం రోజులుగా జియోఫోన్లు మూగబోయి ఫోన్ సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సంబంధిత అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఫైబర్ నెట్ కింద ఫోన్ కనెక్షన్లు ఉండేవి. జియో వచ్చాక చాలా మంది గ్రామస్థులు ఫైబర్‌నెట్ ఫోన్లను తొలగించుకున్నారు. జియో కంపెనీ అధికారులు తమ ఇబ్బందిని గుర్తించి వెంటనే మరమ్మతులు చేసి ఫోన్లు పనిచేసేలా నెట్‌వర్క్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డీఎస్సీ పోస్టులలో న్యాయం చేయాలి

పులివెందుల రూరల్, జూన్ 24: మెగా డీఎస్సీలో ఉర్దూ మీడియం పాఠశాలలకు తగినన్ని పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని ప్రభుత్వానికి తెలియజేయాలని ఎస్టీయూ మైనార్టీ మాజీ కన్వీనర్ పి.సనావుల్లా కోరారు. సోమవారం విజయవాడలో మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జనాబ్ ఫారుఖ్ షుబ్లిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సనావుల్లా మాట్లాడుతూ జీఓ 117 ను రద్దు చేసి ఉర్దూ పాఠశాలలో ఎస్జీటీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. అలాగే ఉర్దూ మీడియం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో రోల్‌కు తగినన్ని పోస్టులను మంజూరు చేసి భర్తీ చేయాలని కోరారు.

రేపు వేలం: కమిషనర్

కడప (ఎడ్యుకేషన్), జూన్ 24 : కార్పొరేషన్‌లో పాత, కొత్త కూరగాయల మా ర్కెట్, గొర్రెలు, మేకలు, ఎద్దుల మాంసం అంగళ్ల వేలం పాటను బుధవారం మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రవీణ్‌చంద్ తెలిపారు. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.



భూసార పరీక్ష.. నేలకు రక్ష

వీరపునాయునిపల్లె, జూన్ 24: భూసార పరీక్ష నేలకు రక్ష అని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాయసంపల్లె గ్రామంలో భూసారపరీక్ష నిమిత్తం సేకరిస్తున్న మట్టి నమూనాలను ఏఓ శ్యామ్‌బాబుతో కలిసి ఆయన పరిశీలించారు. మండలానికి 670 నమూనాలను లక్ష్యంగా నిర్దేశించారని, రైతు భరోసా కేంద్రం సిబ్బంది మట్టినమూనాలను రైతుల పొలాల నుంచిసేకరించి భూసారపరీక్ష కేంద్రానికి పంపాలన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రం సిబ్బంది సమస్యాత్మక నేలలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వ హించి మట్టి నమూనాలను సేకరించాలని తెలిపారు. ఈ భూసారపరీక్షలు చేసుకోవడం వలన భూమిలో ఉన్న ఎరువుల లభ్యత గుర్తించి తెలుసుకోవచ్చని, పరీక్ష ద్వారా ఎంత మోతాదలో ఎరువులు వేసుకోవాలో తెలుసుకోవచ్చని రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు పెట్టుబడి సాయం కోసం

డీఆర్వోకు వినతిపత్రం

కడప (సెవెన్‌రోడ్స్), జూన్ 24: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు రైతుల ఖాతాలో జమ చేయాలని, సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో డీఆర్వోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం కడప జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని ఎరువులు, విత్తనాల కోసం ఈ ఖరీఫ్‌లో వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతాంగం తీవ్రగా ఇబ్బందులు పడుతుందన్నారు. వెంటనే పెట్టుబడి సాయం కింద ఇస్తామన్న రూ.20వేలు వెంటనే ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన వికాస్ హరిక్రిష్ణ

కడప (ఎడ్యుకేషన్), జూన్ 24 : మైనింగ్, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ కలిశారు. సోమవారం సచివాలయంలో మంత్రి చాంబరులో రవీంద్రను కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కడప 22వ డివిజన్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.


మంత్రిని సత్కరిస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ

డయేరియా నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 24 :కడప నగరపాలక కార్పొరేషన్ పరిధిలో డయేరియా నియంత్రణపై అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ప్ర వీణ్ చంద్ శానిటేషన్ అ ధికారులను ఆదేశించారు. సోమవారం కడప కార్పొరేషన్ వీడియో క్యాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప నగరంలో డయారియా కేసులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, చేతులు శుభ్రంగా ఉండేలా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే కాల్వల్లో ఎప్పటికప్పుడు పూడికలు తీసి శుభ్రం చేయాలని సూచించారు. చిన్నారులకు డయారియా సోకకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

స్వీపర్ల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కడప(కలెక్టరేట్),జూన్ 24: ప్రభుత్వ పాఠశాలల్లో స్వీపర్లుగా పని చేస్తున్న వారికి 10 నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసీ బాదుల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యాసంవత్సరం రాగి జావా, ఉడక బెట్టిన గుడ్లకు సంబంధించిన డబ్బు స్వీపర్లకు చెల్లించ లేదన్నారు. 10 నెలల వేతనాలు చెల్లించాలని విద్యాశాఖాధికారుల చుట్టు తిరిగామన్నారు. అధికారులు పట్టించుకోలేదన్నారు. పాఠశాలల్లో పార్ట్‌టైం పేరుతో ఫుల్ టైం పనులు చేయించుకుంటూ గౌరవ వేతనం రూ.6000 మాత్రమే ఇస్తున్నారని, వేతనాలు పెంచాలని కేసీ బాదుల్లా విన్నవించారు. ఈకార్యక్రమంలో పాఠశాలల్లో పనిచేసే పలువురు స్వీపర్లు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి సహకరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలి: ఆర్‌ఎస్‌యూ

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 24 : జిల్లాలో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీకి సహకరిస్తున్న విద్యా శాఖ అధికారులను సస్పెండ్ చేయాలని ఆర్‌ఎస్‌యూ డిమాండ్ చేసింది. సోమవారం డీఈఓ కార్యాలయం ఎదుట ఆర్‌ఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ ఈ ఏడాది చాలా కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు నిబంధనలు తుంగలో తొక్కి అడ్మిషన్లు చేసుకుంటున్నా అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.

సోమేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

కడప (కల్చరల్), జూన్ 24: దేవుని కడపలో వెలసిన సోమేశ్వరస్వామి దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. దేవదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి జనార్ధన్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ.శ్రీధర్, ఆలయ అర్చకులు వై. మురళీజగన్నాథ్‌శర్మ, సుబ్రహ్మణ్యం, సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు. గత మార్చి 18 నుంచి ఈనెల 24 వరకు స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల ద్వారా వచ్చిన కానుకల మొత్తం రూ.35,492గా నిర్ధారించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పి. పద్మాకర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

'చంద్రబాబు, పవన్‌లతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం'

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 24 : సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని మాజీ కార్పొరేటరు బండి బాబు తెలిపారు. సోమవారం కడప నగరం కో ఆపరేటివ్ కాలనీలో చంద్రబాబు, పవన్ చిత్రపటాలను సచివాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన అంతమై ప్రజాపాలన వచ్చిందన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన రోజే ఐదు హామీలపై సంతకాలు చేశారని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఎన్‌డీఏ కూటమి అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బండారు సత్య, బండి కుమార్, బండి సాయిచరణ్, చంద్రముని, అనూష్, మురికినాటి శేఖర్, మధు, దినేష్, రఘు, యల్లయ్య, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫొటోలతో మాజీ కార్పొరేటర్ బండి బాబు తదితరులు

జీఓ 77ను రద్దు చేయాలి: ఏఐఎస్‌ఎఫ్

కడప (ఎర్రముక్కపల్లె), జూన్ 24 :రాష్ట్రంలో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు కుంటుపడిందని ఉన్నత విద్యకుసంబంధించి జీఓ 77ను రద్దు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి చంద్ర డిమాండ్ చేశారు. సోమవారం కడప నగరం హోచిమన్ భవన్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంటు ప్రైవేటు కళాశాలలో చదువుతున్న పీజీ విద్యార్థులకు కూడా వర్తింపజేయాలన్నారు. విద్యారంగ సమస్యలు, ఇంజనీరింగ్ పాలిటెక్నిక్, ఐటీఐ, అదే విధంగా ఫార్మసీ, పారామెడికల్ లాంటి కోర్సుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు, నాయకులు లీలాక్రిష్ణ, కె.శివశంకర్, తేజా, అభిరానంద్, మస్తాన్, చంద్ర, అశోక్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీబీఎస్‌టీఎఫ్ ప్రధాన కార్యదర్శిగా గోశెట్టి


రామమోహన్

మైదుకూరు, జూన్ 24 : ఏపీ బయాలజికల్ సైన్స్ టీచర్స్ ఫోరం కడప జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైదుకూరుకు చెందిన ఉపాధ్యాయుడు గోశెట్టి రామమోహన్ ఎంపికయ్యారు. సోమవారం కడపలోని మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యవర్గ సభ్యుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవశాస్త్రంలో వచ్చే మార్పులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు ఫోరం ద్వారా విద్యార్థులకు అందిస్తామని తెలిపారు.

అమ్మవారిశాలలో ఆధ్యాత్మిక ప్రవచనాలు

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 24: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో ఈనెల 28 నుంచి మూడు రోజులపాటు ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు భగవతాంర్గత ప్రహల్లాద చరితం, నృసింహ అవతార ఘట్టం, నవవిధ భక్తిమార్గాలు- ఉపాసన అన్న అంశంపై డాక్టర్ డి.సంతోష్‌కుమార్‌శాస్త్రి ప్రవచనాలు ఉంటాయని, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం


డీఎస్పీ కార్యాలయం ఎదురుగా డ్రైనేజీ పనులు చేయిస్తున్న అధికారులు

జమ్మలమడుగు, జూన్ 24: స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని డీఎస్పీ కార్యాలయం, ఆర్టీసీ గ్యారేజీ ఎదురుగా మురుగు కాలువల దుస్థితిపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు కౌన్సిలర్ బాణా శివరామలింగారెడ్డి తెలిపారు. దీంతో నేషనల్ హైవే అధికారులు పరిశీలించి నీళ్ల వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం


గ్రంథాలను ప్రజలకు అందజేస్తున్న కమిటీ సభ్యులు

కాశినాయన, జూన్ 24: మండలంలోని గొంటువారిపల్లె, నర్సాపురం తదితర గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించినట్లు ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక గిద్దలూరు కమిటీ అధ్యక్షుడు ఏ.రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా గురు శిష్య సంబంధం గురించి అందరికి తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో భాగంగా త్రైత సిద్ధాంత గ్రంథాలను పంపిణీచేశారు.

నాగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

ఖాజీపేట, జూన్ 24: పుట్టా సుధాకర్‌యాదవ్ మైదుకూరు శాసనసభ్యుడుగా, ఏలూరు శాసనసభ్యుడుగా పుట్టా మహేష్ గెలుపొందితే నాగనాదేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేస్తానన్న మొక్కుబడిని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె గంగాధర్ సోమవారం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టా సుధాకర్‌యాదవ్, పుట్టా మహేష్ గెలుపొందడంతో అభిషేకాలు చేయించినట్లు తెలిపారు.

సోమేశ్వరాలయ హుండీ లెక్కింపు


కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

కడప (కల్చరల్) జూన్ 24: దేవుని కడపలో వెలసిన సోమేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం హుండీలోని కానుకలను లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి జనార్దన్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. శ్రీధర్, ఆలయ అర్చకులు వై. మురళీ జగన్నాథ్ శర్మ, సుబ్రహ్మణ్యం సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గత మార్చి 18 నుంచి ఈనెల 24వరకూ (మూడు నెలలకు) స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా రూ; 35,492 ఆదాయం వచ్చినట్లు నిర్ధారించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వి. పద్మాకర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

బీసీలకు జీవితాంతం రుణపడి ఉంటా..

● ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, జూన్ 24 : బీసీ వార్డుల్లోనే టీడీపీకి మెజారిటీ వచ్చిందని, తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన బీసీలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రకటించారు. సోమవారం స్థానిక ఆశ్రమం వీధిలోని బీసీ ప్రజా చైతన్య సమాఖ్య కార్యాలయంలో బీసీ నేతలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకునే సంప్రదాయానికి వరదరాజులరెడ్డి స్వస్తి చెప్పాలన్నారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం పాటు పడాలన్నారు. బీసీ భవన్ ఏర్పాటుకు త్వరితగతిన స్థల పరిశీలన చేయాలన్నారు. బీసీలపై దాడులు జరుగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ మీలో ఒక్కడిగానే మెలుగుతూ, మీ కష్టాల్లో బాగం అవుతానన్నారు. కార్యక్రమంలో బీసీ సమాఖ్య నేతలు సంటెన్న వేల్పుల భాస్కర్, బత్తల శ్రీనివాసులు గిద్దలూరు మల్లికార్జున హరినారాయణ, ఆరెకటిక భాస్కర్‌రావు, కొత్తపల్లె శీను నల్లబోతల నాగరాజు అంకాల్ కొండయ్య ,గజ్జెల చంద్రమౌళి జీసీ పుల్లయ్య పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి సన్మానం చేస్తున్న బీసీ సంఘం నేతలు

ప్రభుత్వం మారినా.. అధికారుల తీరు మారదా?

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు, జూన్ 24 : ప్రభుత్వం మారినా ఇంకా కొందరు పోలీసులు, ఇతర శాఖల అధికారులు వైసీపీ నేత రాచమల్లు బంగారెడ్డితో అంటకాగుతున్నారని వారందరూ లోకేష్ రెడ్ బుక్‌లో ఉంటారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం స్థానిక టీబీ రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు లోకేష్ బాబుకు చెడ్డపేరు వచ్చేలా ఏ అధికారి ప్రవర్తించినా తాట తీస్తానని హెచ్చరించారు. అధికారం కోల్పోయాక జగన్‌మోహన్ రెడ్డికి పులివెందుల గుర్తుకు వచ్చిందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేవలం క్రిస్మస్, వైఎస్ జయంతి, వర్ధంతులకు తప్ప ఆయనకు పులివెందులతో పని పడలేదన్నారు. ఐదేళ్ళ పాలనలో స్టీల్‌ప్లాంట్ కానీ మెడికల్ కాలేజీ కానీ, చెన్నూరు చెక్కర ప్యాక్టరీ కానీ గుర్తుకు రాలేదన్నారు. జిల్లాలో పదికి పది సీట్లిచ్చినా ఏమీ చేయలేదన్నారు. ఇప్పుడు ఎవరి కోసం ఓదార్పుయాత్ర చేస్తాడన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఏడాదిపాటు ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించనని అస్త్ర సన్యాసం చేశాడన్నారు. ప్రజల సమస్య వస్తే ప్రతిపక్ష నేతగా రాచమల్లు ప్రశ్నించాలన్నారు. ఇప్పటి నుంచి ప్రొద్దుటూరులో మట్కా, గుట్కా, క్రికెట్ జూదం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావులేదన్నారు. ఇసుక మాఫియాపై కూడా ఉక్కుపాదం మోపుతామన్నారు. ఇసుక మాఫియాతో సెటిల్‌మెంట్లు చేసుకునే పోలీసులు ఇంటికి పోతారన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా ప్రవీణ్ అండగా ఉంటాడన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పద్మనాభరెడ్డి , ఆవుల దస్తగిరి, సుబ్బు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రవీణ్‌రెడ్డి

మెరుగైన సేవలు అందకుంటే ఫిర్యాదు చేయండి

● రిటైర్డ్ జడ్జి వి శ్రీనివాస ఆంజనేయమూర్తి

ప్రొద్దుటూరు జూన్ 24 : మెరుగైన సేవలు అందకుంటే విద్యుత్ అదాలత్‌లో ఫిర్యాదు చేయాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్ రిటైర్డ్ జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి సూచించారు, సోమవారం స్థానిక విద్యుత్ రెవెన్యూ కార్యాలయం ఆవరణలో విద్యుత్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిర్యాదులు చేసినా పరిష్కారం కాని దీర్ఘకాలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఈ సందర్భంగా 14 రకాల ఫిర్యాదులు అందగా, అందులో విద్యుత్ సర్వీసుల కేటగిరి మార్పులకు సంబంధించి 5, లోవోల్టేజీ సమస్యపై నాలుగు, కొత్త సర్వీసులకు రెండు, స్థంబాలలపై తీగల మార్పిడి కోరుతూ మూడు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటిని సత్వరం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్థిక కమిటీ సభ్యుడు కె రామమోహన్ రావు, సాంకేతిక సభ్యుడు అంజనీకుమార్ స్వతంత్ర సభ్యులు ఈశ్వరమ్మ ఎస్ఏవో మధు, డివిజన్ ఈఈ శ్రీనివాసులరెడ్డి డిఈఈలు ఏఈ లు అకౌంట్స్ విభాగం అధికారులు పాల్గొన్నారు.


విద్యుత్ అదాలత్‌లో సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

బీసీలకు సముచిత స్థానం ఇవ్వడం అభినందనీయం

ప్రొద్దుటూరు టౌన్, జూన్ 24: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ నాయకులకు పదవులు కేటాయించి సముచిత స్థానం కేటాయించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎస్.సుబ్బరాజు తెలిపారు. సోమవారం బీసీ సెల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావ్ యాదవ్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా, నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడును అసెంబ్లీ స్పీకర్‌గా చంద్రబాబు నియమించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు అండగా నిలిచిందని, వారికోసం అనేక సంక్షేమ పథకాలు అందజేసిందన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించిన చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవా సమితి అధ్యక్షుడు గోమేదికం సుదర్శన్, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి రామూనాయుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి సిద్దయ్య, నాగసుబ్బరాయుడు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న పిఎస్ సుబ్బరాజు

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించండి


కాశినాయన: అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దారు కృష్ణ


గోపవరంలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దారు రోశన్న

కాశినాయన, జూన్ 24: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించాలని తహసీల్దారు కృష్ణ తెలిపారు. సోమవారం నర్సాపురం తహసీల్దారు కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. మొదటిరోజు నిర్వహిం చిన కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలపై 3 అర్జీలు వచ్చాయని తహసీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పశు సంవర్ధక శాఖ ఏడీ నాగ భూషణం, ఎండీవో మధుసూదన్‌రెడ్డి, మండల వైద్యాధి కారి డా.ప్రశాంతి, డీటీ ప్రసన్నలక్ష్మి, ఆర్ఐ దక్షిణామూర్తి పలువురు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

గోపవరం: గోపవరం మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదికలో ఫిర్యాదు పత్రాలను తహసీల్దారు రోశన్న స్వీకరించారు. సోమవారం ఉదయం 9 నుంచి అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా ఫిర్యాదు చేయాలన్నారు. రాచాయపేట గ్రామ సచివాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. పంచా యతీ కార్యదర్శి నిఖిత, ఇంజనీరింగ్ అసిస్టెంటు రవీంద్ర, వెల్ఫేర్ అసిస్టెంటు బాలకృష్ణ, మహిళా పోలీసు నాగేంద్రమణి, ఎఎన్ఎం సులోచన పాల్గొన్నారు.

భూ సమస్యలపై తహసీల్దార్‌కు అర్జీలు

కొండాపురం: చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో భాగంగా కొండాపురం తహసీల్దార్‌కు సోమవారం పలు అర్జీలు వచ్చాయి. అన్నీ భూసమస్యలకు సంబంధించిన అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. స్పందనకు బదులు ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలో తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

వివాదాస్పద స్థలంపై విచారణ

పోరుమామిళ్ల, జూన్ 24 : మండలంలోని రంగసముద్రం పంచాయతీ నర్సింగపల్లెలో సర్వే నెం.570/1 , 570/2లో ఉన్న స్థలాన్ని తహసీల్దారు శిరీషా పరిశీలించి భూమి హద్దులు నిర్ధారించారు. రెండు రోజుల క్రితం దేవాలయ నిర్మాణం కోసం గ్రామస్తులందరూ ఆ స్థలాన్ని కౌలుకు తీసుకుండగా కొందరు తమ పట్టా ఉందని అడ్డు పడడంతో గ్రామస్తులంతా ఒక్కటై నిరసన తెలుపుతూ రోడ్డుపై బైఠాయించిన విషయం పాఠకులకు విదితమే. ఈ సంఘటనపై సోమవారం సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపారు. తహసీల్దరు కార్యాలయం రికార్డుల మేరకు కలెక్టరుకు నివేదిక పంపారు.


నర్సింగపల్లెలోని స్థలాన్ని పరిశలిస్తున్న తహసీల్దరు శిరీషా

నెల రోజులైనా అందని ఉపాధి బిల్లులు

● ఆందోళనలో కూలీలు


ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

రాజుపాలెం, జూన్ 24 : నెల రోజుల నుంచి కూలి డబ్బులు అందలేదని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం కింద పనులు చేసిన పేదలు వాపోతున్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయిన నేపథ్యంలో పనులు లేక ఇబ్బందులు పడుతున్న తాము ఈ డబ్బుల కోసం ఎదురు చూసే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. మండలంలో దాదాపు 15 పంచాయతీల్లో రోజుకు 2 వేల మందికి పైగా ఉపాధి పనుల్లో పాల్గొన్నారు. అయితే మే నెల 19 నుంచి నేటి వరకు చేసిన పని దినాలకు దాదాపు రూ.60 లక్షల పైగా బిల్లులు మంజూరు కావలసి ఉందని అధికారులు చెబుతున్నారు. అప్పటి నుంచి ఒక్కో కూలీకి రూ.3వేల పైగా రావాల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా రాలేదని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ కూలి డబ్బులు చెల్లించాలని కోరుతున్నారు.

'కలసపాడు తహసీల్దారును అరెస్టు చేయాలి'


మాట్లాడుతున్న కేవీపీఎస్ నేత ప్రవీణ్‌కుమార్

కలసపాడు, జూన్ 24 : అవినీతికి పాల్పడిన కలసపాడు మండల తహసీ ల్దారును వెంటనే సస్పెండ్ చేయాలని మండల కేవీపీఎస్ నాయకులు డిమాం డ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు డి.ప్రవీణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 21న పిడుగుపల్లె కలప లారీని పట్టుకున్న తహసీల్దారు పర్మిషన్ ఉన్నా, రెండు రోజులు అక్కడే ఉంచారని ఆరోపించారు. మండలంలోని వైసీపీ నాయకులు పంచాయతీ చేసి ముడుపులు చెల్లించిన తర్వాతే వదిలివేశారని తెలిపారు. గత నెలలో మండలంలోని రాచ్చెరువు, పెండ్లిమర్రిచెరువు, ఎర్రగుంట చెరువు, తంబళ్లపల్లె చెరువుల నుంచి వందలాది ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలించారన్నారు. ఈ విషయంపై బద్వేలు ఆర్డీవో జిల్లా కలెక్టరుకు నివేదిక పంపుతామన్నారని తెలిపారు. అయితే వీఆర్వోపైన ఎటువంటి చర్య లేదన్నారు. వెంటనే అవినీతి అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుదర్శన్, ఆవాస్ మండల కార్యదర్శి చిన్ననాగూరువలి పాల్గొన్నారు.

వయోజనులు టీకాలు వేయించుకోవాలి

పోరుమామిళ్ల, జూన్ 24 : 60 ఏళ్లు పైబడి, బాడీమాస్ ఇండెక్స్ 18 లోపు ఉన్న వారంతా బీసీజీ టీకాలు వేయించుకోవాలని వైద్యాధికారి మేరీ యల్సా, డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ కరిష్మా సూచించారు. సోవవారం మండలంలోని అన్ని విలేజీ హెల్త్ క్లినిక్‌లలో వయోజనులకు క్షయ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుమేహులు, ధూమపానం చేసేవారు, టీబీ మందులు వాడి తగ్గిన వారితో పాటు, టీబీ వ్యాధి బాధితులు ఉన్న కుటుంబాల్లోని 65 ఏళ్లు పైబడ్డ వారందరూ ఈ టీకాలు వేయించుకోవాలన్నారు. ప్రతి హెల్త్ సెంటరులో ఆరోగ్యసిబ్బంది ప్రతి సోమ, గురువారం బీసీజీ వ్యాక్సిన్ వేయాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే


చిన్నారులతో ఐసీడీఎస్ సిబ్బంది

మైదుకూరు, జూన్ 24 : మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాపురం అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం గ్రాడ్యు యేషన్ డే నిర్వహించారు. 5 ఏళ్లు దాటిన పిల్లలను పాఠశాలలకు పంపే ఈ కార్యక్రమాన్ని సీడీపీవో శ్రీ దేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాథమిక విద్యపై అవగాహన క ల్పించి, ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు ప్రశాంతి, కార్యకర్తలు భారతి, ధనలక్ష్మి, అనిత, అనూష, వేదమ్మ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏలకు పే స్కేల్ మంజూరు చేయాలి


నారా లోకేష్‌తో నాగేశం

బద్వేలు/అట్లూరు, జూన్ 24: వీఆర్‌ఏలకు పేస్కేల్ ఇవ్వాలని ఏపీ వీఆర్‌ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం, గౌరవ అధ్యక్షుడు ఈశ్వరయ్య సోమవారం విజయవాడలో మంత్రి నారా లోకేష్‌కు విన్నవించారు. బ్రిటిష ప్రభుత్వ కాలం నుంచి నేటి వరకు వీఆర్‌ఏలు రెవెన్యూ విధులు నిర్వహిస్తున్నా.. పార్ట్ టైం వేతన మే ఇస్తున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. తక్షణమే వీఆర్‌ఏలకు పే స్కేల్ అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీఆర్‌ఏలకు పే స్కేల్ మంజూరు చేయడంతో పాటు, నామిని వీఆర్‌ఏలు గా ఉన్నవారిని రెగ్యులర్ చేయాలని , అటెండర్, వాచ్‌మన్, డ్రైవర్, వీఆర్వోలకు పదోన్నతులు కల్పించి వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగాంజనేయులు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

జమ్మలమడుగు/ ప్రొద్దుటూరు టౌన్, జూన్ 24 : ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత, ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ఆమె భర్తపై సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు రామాజీ ఇమ్మాన్యుయేల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఫిర్యాదు చేయడంతో ఈ నెల 1న జమ్మలమడుగులో రెండు హోటళ్లపై ఫుడ్ ఇన్‌స్పెక్టర్ హరిత నామ మాత్రంగా దాడులు చేశారని, ఇందుకు సంబంధించిన ఆధారాలు, ఆయా హోటళ్ల యజమానులు చెప్పిన రికార్డును ఉన్నతాధికారులకు అందజేసినట్లు ఆయన వివరించారు. పదేళ్లగా జమ్మలమడుగులో తనిఖీలు లేవని, తాను ఫిర్యాదు చేసినందునే దాడులు చేసినట్లు ఓ హోటల్ యజమాని చెప్పారన్నారు. అప్పటి నుంచి ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ హరిత, ఆమె భర్త తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో తెలియజేసినట్లు వివరించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు హోటళ్లలో తనిఖీలు చేయడంతోపాటు, తనను బెదిరించేవారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశానన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు


విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న సీఐ యుగంధర్

బద్వేలుటౌన్, జూన్ 24 : విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సీఐ యుగంధర్ అన్నారు. సోమవారం పట్టణంలోని కోటిరెడ్డినగర్, ఎంపీపీ పాఠశాలలో 100 మంది విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ సహకారంతో విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ యుగంధర్ మాటాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓబులరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, నరేంద్ర కుమార్, పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, ఎర్రంరెడ్డి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో నిలిచిన వర్షపునీరు


పొలాల్లో నిలిచిన వర్షపునీరు

జమ్మలమడుగు, జూన్ 24 : జమ్మలమడుగు మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సలివెందుల, దేవగుడి, పి.సుగుమంచిపల్లె తదితర గ్రామాల మధ్య పొలాల్లో వర్షపునీరు నిలిచింది. నాపరాళ్ల గనులు, పురాతన కోనేర్లు నిండిపోయాయి. పొలాల్లో నీరు నిలవడం రైతులకు ఇబ్బందికరంగా మారింది. అయితే, వరి రైతులకు ఈ పరిస్థితి ఉపయోగకరమేనని అంటున్నారు.

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి


బయనపల్లె చెరువులో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది

బద్వేలుటౌన్, జూన్ 24 : బయనపల్లె ప్రజలు శ్మశానంగా వాడుకుంటున్న స్థలం కబ్జాకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి సోమవారం రెవిన్యూ, పోలీసు అధికారులను కోరారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయనపల్లెలోని సర్వేనెంబర్ 23బిలో 1.94 ఎకరాల విస్తీర్ణంగల చెరువును కొందరు కబ్జాచేసేందుకు ప్రయత్నించినట్లు తమ దృష్టికి వచ్చిందని పార్టీలకు అతీతంగా ఎంతటివారినైనా కఠినంగా శిక్షించి ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా చూడాలని కోరారు. వెంటనే స్పందించిన సంబంధిత అధికారులు బయనపల్లె చెరువులో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

పొంచి ఉన్న ప్రమాదం


స్తంభం పక్కనే ఆరేసిన దుస్తులు, పక్కనే ఎద్దులు

జమ్మలమడుగు, జూన్ 24: జమ్మలమడుగులోని పలుచోట్ల విద్యుత్ స్తంభాలకు తీగెలు ముళ్లకంపలా అల్లుకుని ఉన్నాయి. దీంతో ఇబ్బందికరంగా ఉంటోందని స్తంభం పక్కనే నివాసం ఉంటున్న వారు వాపోతున్నారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్‌బజార్, నాగులకట్ట వీధిలోని పలుచోట్ల ఈ పరిస్థితి ఉంది . మండలంలోని పెద్దదండ్లూరు గ్రామం ప్రధాన సెంటర్‌లో ఓ ఇంటి వద్ద విద్యుత్ తీగెలు ప్రమాదకరంగా మారాయి. ఈ తీగెల పక్కనే చెట్లు ఉన్నాయి. స్తంభం పక్కనే స్థానికులు దుస్తులను ఆరేశారు. అక్కడే ట్రాక్టర్ ఇంజన్‌ను నిలిపి ఉంచడంతో పాటు, ఎద్దులను కట్టేశారు. ఇలా ఉండడం ప్రమాదకరం కావడంతో, అధికారులు గ్రామ సర్పంచ్ పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.